జాభిష్యందము. ఇవి మొదటవచ్చినపుడు చికిత్స చేయకుండి లేని అధిక మంధములు జనియించును. కనులు తీవ్ర వేదనలం గలిగియుండును. పోటు తీవ్ర నొప్పియుండిన వాతాధిమంధము. మంటలు, నీరుకారుట, పోటు పిత్తాధిమంధము. పుసికట్టుట, జిగురుగా నీరువడుట, మసక యివి కలిగిన కఫజాధిమంధము. రక్తముకారిన, నెత్తురువలె నెఱ్ఱవడియుండిన, కనులు మూతలు పడిన, బాగుగా చూడలేకపోయిన వాపు కలిగిన రక్తాధిమంధము. కన్నులు వెల్లగించినట్లును, చిలుకునట్లునుండును. తలలో నగము మర్దింపబడినటుల నుండును. ఇవి అధిమంధమునకు సామాన్య లక్షణములు. వీనిని చికిత్సచేయక యలక్ష్యముగా నుండినయెడల కఫాధిమంధమైన ఏడుదినములలోను, రక్తాధిమంధమైనయెడల ఐదుదినములలోను, వాతాధిమంధము ఆరు దినములలోను, అపథ్యము మొదలగువానిచే పిత్తాధిమంధము ౩ దినములలోను జూపును బోగొట్టును.

## ౕ. ముల్లంగి.

ఇది పెద్దముల్లంగి, పిన్నముల్లంగి, ఏరుముల్లంగి యివి మూడు విధములైనవి.

నిఘంటువు :—మూలకము, హరిపర్ణము, త్రిక్తకము, శౌచసేవితము, నీలకందము, మహాకందము, రుచికము, హస్తిదంతిక, ఫలంకషము, బాలమూలము, పుష్కరచ్ఛదము ఇవి పెద్దముల్లంగి పేళ్ళు.

శాలేయకము, క్షుద్రమూలము, చాణక్యము, మరుసంభవము, చరణము, మర్కటము, మిశ్రము, విష్ణుగుప్తఫలము యివి పిన్నముల్లంగి పేళ్ళు.

యామిఘ, మూలకము, నిర్ఘిష్టము, వాతజాగరము యివి ఏరుముల్లంగి పేళ్ళు.

### గుణోపయోగములు.

పెద్దముల్లంగి తీక్ష్ణముగ నుండును. ఇది మూలవ్యాధి, త్రిదోషములు, విషము, కఫము, కాసము, అతిరక్తము వీనిని నివర్తించును. శీతవీర్యము, ధాతుపుష్టి వీనిని గలిగించును. పిన్నముల్లంగి ఉప్పగను గురువుగ నుష్ణముగ నుండును. కఫము, పిత్తము, వాతము, శ్లేతసాశము, అగ్నిమాంద్యము వీనిని నశింపజేసి యగ్నిదీపనమును గలిగించును. ఏరుముల్లంగి చులకనగనుండును. పిత్తాధిక్యము, కాస, గుల్మము, నేత్రరోగము, త్రిదోషములు, కుష్ఠువు, విషము వీనిని హరించును.



## 6. కాచి.

నిఘంటువు :—కాకమాచి, ధ్వాంక్షమాచి, కాకసాహ్వా, వాయసి, కట్వీ, కట్వాఫల, రసాయనవర, బహుళ, కాకమాత, గుడఫల యివి కాచి పేళ్లు.

### గుణోపయోగములు.

కాచి జిగటగ, ఉష్ణముగ, బలకరముగ, మనోహరముగ నుండును. ఇది త్రిదోషములు, వాపు, కుష్ఠము, అర్శస్సు, జ్వరము, మేహము వీనినిహరించును. కంఠనాదము శుక్రము వీనినివృద్ధిపఱచును.

## 7. తులసి.

ఇది తులసి కృష్ణతులసియ్యని రెండువిధములు.

నిఘంటువు :—సురస, తులసి, గ్రామ్య, ఆలస, బహుమంజరి, అధీత, రాక్షసి, గౌరి, భూతఘ్ని, దేవదుందుభి, చక్రపర్ణి, నాగకూత, సురభి, సుకమంజరి యివి తులసి పేళ్ళు.

జంబీర, ఖరపత్ర, ఫణి, ఫణాజిక, సుసాంభక, మరువక, మరుమారీచక, తీక్ష్ణగంధ, అర్జక, మంజరీక, సుగంధక యివి కృష్ణతులసి పేళ్ళు.

### గుణోపయోగములు.

తులసి చులకనగ, చేదుగ, ఉష్ణముగ, రూక్షముగ, రుచికరముగ నుండును. కఫము, వాతము, క్రిమిరోగము వీనిని నివర్తించి అగ్నిదీపనమును గలిగించును.

గుణోపయోగములు.

జువ్వి శీతలముగ గురువుగ - రుచిగ రూక్షముగ నుష్ణముగ నుండును. ఇది విసర్పి, వ్రణము, క్షుద్రరోగము, ప్రదరరోగము వీనిని హరించును. వెంట్రుకల రాలించును.

## 7. జువ్వి.

నిఘంటువు :—ప్లక్షము, పవీతనము, శృంగి, సుపార్శ్వకము, చారుదర్శనము, ప్లవంగము, గర్ధభాండము, కమండలు, పటి, ప్లక్షము, పూగము, తుంగప్రరోహము, నసీత, శీతవీర్యకము జువ్వి పేళ్ళు.

గుణోపయోగములు.

జువ్వి శీతలముగ జిగటగ నుండును. శోఫ, వ్రణము, వాతము వీనిని హరించును.

## 8. నేరేడు.

ఇవి నేరేడు కాకినేరేడు అని రెండు విధములు.

నిఘంటువు :—జంబు, సురభిపత్ర, రాజజంబు, మహాఫల, సౌరభి, మహాస్కంధ, మహాజంబు ఇవి నేరేడు పేళ్ళు. కాకజంబు, మేఘపర్ణ, నాదేయి, రాజవల్లభ యివి కాకినేరేడు పేళ్ళు.

గుణోపయోగములు.

నేరేడు మధురముగ గొంచెముష్ణముగ వగరుగ మలబద్ధకారిగ నుండును. కంఠమునకు మేలుచేయును. ఇది శ్వాస, శోష, బడలిక, ముఖరోగము, అతిసారము, కఫము, కాసము వీనిని నశింపజేయును. వీనిఫలములు మధురముగ మలబద్ధకారిగ గురువుగ రుచిగ నుండును.

కాకినేరేడు వగరుగ నుష్ణముగ పాకముచే మధురముగ గురువుగ నుండును. ఇది తాపము, బడలిక, అతిసారము వీనిని హరించును. శుక్రము, బలము వీనిని వృద్ధిపఱచును.

సిద్ధమూలికా రహస్యము యంత్ర మంత్ర సహితము
సంపూర్ణము. విజయతేతరామ్.

# కుంభముని. (అగస్త్యుడు.)

## 1. పసవు.

గీ॥ పసపు చేదుగ రూక్షగ నెసగు మాని । పసపునకునుష్ణ మధికంబు
వ్రణముదురదు । కుష్ఠమునువిషోష్ణంబులు గుదురుపఱచు । మేహ
శాంతియగును గాంతి దేహమునను॥

గీ॥ అధికరించును బసపుచే నరసి చూడ । మానిపసపువ్రణంబుల
మాన్పిదురద । దోషముఖకర్ణనేత్ర రుగ్ద్రోహనకరి । వీరలక్ష్మీప్రియ
నివేశ వేంకటేశ॥

## 2. తిప్పతీగ.

క॥ కారముగనుండు శాకము । చేరుచిగానుండువగరు జేదునుగలదై ।
యారోగ్యమొసగు జులకన । చేరునుమలబంధకారి జీవంతికహారీ॥

సీ॥ రక్తదోషంబులరమణీయవాతంబు వాతినిభ్రమలనుపాండువులను ।
రక్తమూలశ్లేష్మ ప్రమ్యకాసంబుల మేదోవిసర్పకామిలల గొట్టు ।
కుష్ఠువుజ్వరమును గూర్చునుదురద్దల బోగొట్టు క్రిమిరోగముల
దోలంచు । వాతరక్తంబును వడిగొట్టిపిత్తంబు పేరులేకయుచేయు
జేర్చితోడ॥

గీ॥ తిప్పతీగకు నెనయేది తిత్తిగిచూడ । నేతితోగొన్న వత్తును నీళ్లు
వాయు । బెల్లమునదిన్న మలమును వెడల జేయు । పంచదారను
బిత్తముల్ పాఱిపోవు॥

ఆ-వె॥ తేనతోడదిన్న మానుకఫంబులు । వాయునాముదమున వాతరక్త ।
మాము వాత మేగునలసొంటి సేవింప । వీరమాని వేళ వేంకటేశ॥

## 3. అల్లము.

ఉ॥ అల్లము కారమై యరుచి నారయు శూలన్ను దోషిలు శ్లేష్మముల్ ।
దుల్లగ జేయు వాతముల డొక్కల జీల్చును నగ్నిమాంద్యముల్ ।
ద్రెళ్లనొనర్చు పాండువుల దేల్చు త్రిదోషములన్ హరించును ।
చుల్లములోన నెంచి సుఖమొందుడు చేయును ధాతుపుష్టినిన్॥

## 4. పిప్పలి.

గీ॥ కారమురుచిజిగటగలశీతకరి శొంఠి । కారముష్ణగుణము గలదిచవ్య । మ
నఘ స్వాదుగనునతి కారమునునుష్ణ । ముగజపిప్పలందుముదముతోడ॥

